క్లుప్తంగా

ఘనంగా గురుపూజోత్సవం



లింగంపేట(ఎల్లారెడ్డి) : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం లింగంపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 17 మంది ఉత్తమ గురువులను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేశ్, తహసీల్దార్ నరేందర్, పాఠశాలల హెచ్‌ఎం, టీచర్లు తదితరులున్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ఇనుప ట్యాంకులపై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో అది ప్రమాదకరంగా మారింది. ముందస్తు చర్యలను తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

గండిమాసానిపేటలో పోషణమాసం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గండిమాసానిపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణమాసం నిర్వహించారు. పోషణమాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పోషకాహారం అందించాలని సూపర్‌వైజర్లు లత, భారతి, హారతి అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దేవకర్ణ, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

సోమార్‌పేట్‌లో తాగునీటి కోసం ధర్నా



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని సోమార్‌పేట్ గ్రామస్తులు శుక్రవారం నీటి కోసం ధర్నా చేశారు. వారం రోజులుగా సరిపడా నీరు రాక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో జీపీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన తెలిపి ధర్నా చేశారు. గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను కోరారు.

హైదరాబాద్‌కు తరలిన పార్ట్‌టైం టీచర్లు



ఎల్లారెడ్డి : విధుల నుంచి తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేస్తు పార్ట్‌టైం గురుకుల ఉపాధ్యాయులు శుక్రవారం హైదబాద్‌లోని ప్రజాభవన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అకారణంగా పార్ట్‌టైం గురుకుల ఉపాధ్యాయులను తొలగించడంతో వారు హైదారాబాద్‌లో ధర్నా నిర్వహించారు. దీంతో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, కోదండరాం స్పందించి ఉద్యోగాల్లో చేరేలా ఉత్తర్వులు అందిస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు.

సామాజిక బాధ్యతలో ఎల్‌ఐసీ ముందంజ



కామారెడ్డి అర్బన్ : పేద, మధ్య తరగతికి అతి తక్కువ ప్రీమియంతో సామాజిక బాధ్యతగా జీవిత బీమా పాలసీలు అందించడంలో ఎల్‌ఐసీ ముందుందని యాక్సిస్ బ్యాంక్ కామారెడ్డి శాఖ మేనేజర్ ఆదినారాయణ మూర్తి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎల్‌ఐసీ బీమా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆదినారాయణ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీనియర్ ఏజెంట్ చంద్రయ్యను సన్మానించారు. ఎల్‌ఐసీ బీఎం కృష్ణమోహన్, ఏబీఎం హిమాన్షు చౌహన్, డీవో సందీప్ పాల్గొన్నారు.



బీబీపేటలో మట్టి గణనాథుల ప్రతిమలను అందజేస్తున్న షబ్బీర్ అలీ



ఎల్లారెడ్డి బల్దియాలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో..



సదాశివనగర్‌లో ముస్తాబైన గణేశ్ మండపం

మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలి

గణనాథుడు పూజలందుకునేందుకు సిద్ధమయ్యాడు. జిల్లావ్యాప్తంగా శుక్రవారం వివిధ స్వచ్ఛంద సంస్థలు, అధికారుల ఆధ్వర్యంలో మట్టివినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారులు మట్టి వినాయకులను తయారు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



గణనాథులను తయారు చేసిన బోర్లం ప్రైమరీ స్కూల్ విద్యార్థులు



బీర్కూర్‌లో చిన్నారులు తయారు చేసిన మట్టి గణపతులు



జిల్లా కేంద్రంలో విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ



లింగంపేటలో..



టెక్రియాల్ ఉన్నత పాఠశాలలో..



గోలిలింగాల పాఠశాలలో..



మద్నూర్‌లో గణేశ్ మండపం సెట్టింగ్..



పట్టణంలో మట్టి వినాయక విగ్రహాలను, మొక్కలను పంపిణీ చేస్తున్న డీఎఫ్‌వో నిఖిత



పెద్దకొడప్‌గల్‌లో భారీ గణనాథుడిని మండపానికి తరలిస్తున్న యువకులు



ఎల్లారెడ్డిలో..

గ్రామాల్లో వైద్యశిబిరాలు



చీనూర్‌లో పరీక్షలు చేస్తున్న వైద్యులు



అన్నారం ప్రభుత్వ పాఠశాలలో..

నాగిరెడ్డిపేట (ఎల్లారెడ్డి) : మండలంలోని చీనూర్, పోచారం గ్రామాల్లో శుక్రవారం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీనూర్‌లో 96 మందికి, పోచారంలో 108మందికి వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ సృజన్‌కుమార్, దేవదాస్, అజయ్, అపర్ణ, జ్యోతి, లత, శ్రీదేవి తదితరులున్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

పిట్లం(జుక్కల్) : రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది, ఆర్బీఎస్కే సిబ్బంది శుక్రవారం మండలంలోని అన్నారం గ్రామం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 133 విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అర్జున్, కంటి వైద్య నిపుణులు మజ్హల్, హెల్త్ అసిస్టెంట్ విజయ్ కుమార్, సద్గుణ, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

రక్త పరీక్షలు చేయించుకోవాలి

రామారెడ్డి : రెండు మూడు రోజులు జ్వరం వస్తే రామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని రామారెడ్డి ప్రభుత్వ వైద్యాధికారి సురేశ్ సూచించారు. మండల కేంద్రంలో పోసానీపేట గ్రామంలో శుక్రవారం ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో జ్వరాలు , బీపీ, షుగర్ సమస్యలు ఉన్న వారిని వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి జనార్దన్, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి , హెచ్‌సీ జార్జ్ తదితరులున్నారు.

బగళాముఖి పీఠం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి పట్టణంలోని బగళాముఖీ పీఠం ఆధ్వర్యంలో జ్యోతిష్య పండితులు క్రాంతి పటేల్ శుక్రవారం ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని అన్నారు. పీఠం తరపున ప్రతియేటా ఉచితంగా మట్టి గణపతులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఠం సభ్యులు వెంకటేశం, శివరాజు, సాయినాథ్ తదితరులున్నారు.

ప్రభుత్వ కిట్ల పంపిణీ



బాన్సువాడ : ఖమ్మం పట్టణంలోని జూబ్లీ పుర కాలనీలో మున్నేరు వాగు ముంపు వరద బాధితులకు శనివారం ప్రభుత్వ కిట్లను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహార కిట్లను బాధితులకు అందజేసినట్లు ఆయన అన్నారు. జూబ్లీ పుర కాలనీలో 500 మంది బాధితులకు ఆహార కిట్లను అందజేశామన్నారు. ఆగ్రో ఎండీ రాములు, తహసీల్దార్ స్వామి, ఎంపీడీవో రవీందర్, కౌన్సిలర్ లక్ష్మణ్, సత్యం తదితరులు ఉన్నారు.

ప్రహరీ నిర్మాణానికి నిధులివ్వాలి



కామారెడ్డి టౌన్ : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కూలిన కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ నిర్మాణానికి నిధులను కేటాయించాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలోఆయనను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఎస్ఎస్ యూవి జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.ఆజాద్, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం తదితరులున్నారు.

పీహెచ్‌సీ పరిశీలన

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహాడ్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి రాజారాం తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో ఎన్ని గదులు ఉన్నాయని, ఎన్ని బెడ్‌లు ఏర్పాటు చేశారని, ప్రతిరోజు ఎంతమంది రోగులను చూస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్న వేళ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంపీడీవో సయ్యద్ సాజీద్‌అలీ, వైద్యసిబ్బంది ఉన్నారు.



బాలల హక్కులపై అవగాహన



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని పొల్కంపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల పరిరక్షణ విభాగం సభ్యులు మోహన్, సూర్యప్రకాష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



పెద్దమల్లారెడ్డిలో పర్యటిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

భిక్కనూరు : ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని డీపీవో శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో పర్యటించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి, ఈవో లక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయగౌడ్, హెల్త్‌సూపర్‌వైజర్ వెంకటరమణ, వైద్యసిబ్బంది హేమలత, మౌనిక లక్ష్మిలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : పట్టణంలోని 2వ వార్డులో డ్రైయినేజీ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రత్యేక నిధులతో మురికి కాలువల నిర్మాణం పనులకు అనుమతులు ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్ అన్నారు. నాయకులు శేకావత్, సాయిబాబా, రఫీక్ ఉన్నారు. మండలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాలాజీనగర్ తండా, శివాపూర్ గ్రామాలను ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు, ఎంపీవో ప్రకాష్ తదితరులున్నారు.

బాన్సువాడ : ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీర్కూర్ ప్రత్యేక అధికారి అనిల్ అన్నారు. బీర్కూర్ మండల కేంద్రంలో ఫ్రైడే –డ్రై డేను నిర్వహించారు. జీపీ కార్యదర్శిలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్ గ్రామస్తులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కాటేపల్లిలో జీపీ సిబ్బందితో గడ్డి మందు పిచికారి చేయించారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఒంటర్‌పల్లి, నల్లమడుగు, లింగంపేటల్లోని వీధుల్లో శుక్రవారం పారిశుధ్యం పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. ఎంపీవో మలహరి, కార్యదర్శి శ్రవణ్‌కుమార్, వైద్య సిబ్బంది, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి



భిక్కనూరులో ఆహ్వానపత్రికను అందజేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు



రాజంపేటలో..

భిక్కనూరు : జిల్లా కేంద్రంలో 15న రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు సంతోష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన భిక్కనూరు మండలం జంగంపల్లి పాకనాటిరెడ్డి సంఘం సభ్యులకు రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందజేశారు. నేతలు నాగన్నగారి నరేందర్‌రెడ్డి, చెన్నప్పగారి అనిల్‌రెడ్డి, చెన్నప్పగారి ప్రవీణ్‌రెడ్డి ఉన్నారు.

రాజంపేట : రెడ్డి సమ్మేళనానికి రావాలని పేర్కొంటూ శుక్రవారం రాజంపేట మండలంలో తొమ్మిది గ్రామాల్లో ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కొలమి రాజ్‌కుమార్ రెడ్డి, బాణాల మల్లారెడ్డి, కుంట సంతోష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

షిర్డీ సాయి ఆశ్రమ వార్షికోత్సవం



పిట్లం(జుక్కల్) : మండలంలోని కుర్తి గేటు వద్ద షిర్డీ సాయి ద్వారకమయి ఆశ్రమం 18వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా బారడి పోచమ్మ పండుగ



బాన్సువాడ రూరల్ : మండలంలోని బోర్లంలో శుక్రవారం బారడి పోచమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. బాజాభజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులోని బారడిపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో శుక్రవారం ధర్మసమాజ్ పార్టీ నూతనంగా మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేకుల పల్లి రాజశేఖర్, గౌరవ అధ్యక్షుడిగా బాబు సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా బాబు, ప్రధాన కార్యదర్శిగా నితిన్,సహాయ కార్యదర్శిగా కొడి మోహన్, కోశాధికారిగా రవిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



బీబీపేట : వినాయకుల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఎస్సై ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఆయా గ్రామాల గణేశ్ మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. మండపాల వద్ద విద్యుత్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించేలా చూసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ ఏఈ దివ్యగాయాత్రి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఫిల్టర్ బెడ్ పరిశీలన



బాన్సువాడ : బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరి రాజు శనివారం ఫిల్టర్ బెడ్‌ను సందర్శించారు. మంజీర నుంచి ఫిల్టర్ బెడ్‌కు మంచినీటి సరఫరా అవుతుండడం ఫిల్టర్ చేసే విధానాన్ని పరిశీలించారు. వర్షాల కారణంగా మంచినీళ్ల రంగుమారడంతో ఫిల్టర్ బెడ్‌లో ఇసుకను మారుస్తున్నారు. పట్టణానికి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కౌన్సిలర్ కిరణ్, కనుకుట్ల రాజు, సిబ్బంది సతీష్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పంటపొలాల పరిశీలన



భిక్కనూరు : మండలంలోని అంతంపల్లి గ్రామంలోని పంట పొలాలను భిక్కనూరు మండల వ్యవసాయాధికారి రాధారెడ్డి శుక్రవారం పరిశీలించారు. భారీ వర్షాలతో నీట మునిగిన దెబ్బతిన్న పంటలను ఆమె పరిశీలించారు. రుణమాఫీ జరుగని రైతుల వివరాలను ప్రభుత్వానికి అందజేస్తున్నామన్నారు. ఏఈవో లిఖిత్‌రెడ్డి రైతులు ఉన్నారు.

సోలార్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన



పిట్లం(జుక్కల్) : మండలంలోని గద్దగుండు తండా శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన ఖాళీ (ప్రభుత్వ) స్థలాన్ని శుక్రవారం డీఆర్‌డీవో (పీడీ) సురేందర్ పరిశీలించారు. ఆయనతో పాటు ఐకేపీ ఏపీఎం శిరీష, సీసీలు తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

పాఠశాలల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన వివరాలను హెచ్‌ఎంలు ఆన్‌లైన్ యూడైస్‌లో నమోదు చేయాలని ఎంఈవో వెంకటేశం అన్నారు. శుక్రవారం జెడ్పీ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు పాఠశాలలోని విద్యార్థులు, మౌళిక వసతులు, పాఠశాలలో ఉన్న ఫర్నిచర్ తదితర అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు తదితరులున్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి మృతికి సంతాపం



బాన్సువాడ రూరల్ : మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద గురువారం బాన్సువాడ నియోజకవర్గ మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాగాంధీ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలక్రిష్టారెడ్డి మృతికి సంతాపకంగా చిత్రపటం ఎదుట నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలువశ్యాం, ఉడుత గంగాధర్, మాజిద్ తదితరులున్నారు.

రమేశ్ సేట్ మృతి తీరని లోటు



మద్నూర్(జుక్కల్) : మద్నూర్ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన బీజేపీ సీనియర్ నాయకుడు, ఆర్యసమాజ్, ఆదర్శ సేవా సమితి అధ్యక్షుడు తమ్మేవార్ రమేశ్ సేట్ మృతి తీరని లోటని బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఆయన మృతి చెందగా శుక్రవారం మండల కేంద్రంలో రమేశ్ సేట్ అంత్యక్రియలను నిర్వహించారు. అంత్యక్రియలకు జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతల స్వీకరణ

బిచ్కుంద(జుక్కల్) : మండల ప్రత్యేక అధికారిగా మైన్స్ ఏడీ నగేష్ శుక్రవారం మండల పరిషత్‌లో మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక అధికారిగా ఉన్న జెడ్పీ సీఈవో చందర్ నాయక్‌ను సదాశివనగర్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు



కామారెడ్డి అర్బన్ : యువత మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఇంపాక్ట్ మోటివేటర్ రమేశ్ చైతన్య అన్నారు. శుక్రవారం కామారెడ్డి బాలుర గిరిజన వసతి గృహంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ నషా ముక్తి భారత్ 'డ్రగ్స్ రహిత తెలంగాణ' కార్యక్రమంలో రమేశ్ చైతన్య మాట్లాడారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎస్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899